బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే ఉద్యమం ఉధృతం

● బీపీ మండల్ జయంతి వేడుకల్లో ఎంపీ ఆర్.కృష్ణయ్య

నల్లగొండ బీపీ మండల్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 25 : పంచాయతీ రాజ్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 20 నుంచి 42 శాతానికి పెంచాలని, లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం బీపీ మండల్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రభుత్వం ఒక వైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ కులగణన చేపట్టి దాని ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి. బీసీ సంఘాల ఆధ్వర్యంలో కులగణన చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ మూడు నెలలుగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఓయూ విద్యార్థి ఉద్యమ నేత రాజా రం యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కులగణన చేపట్టాలని,స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీపీ మండల్ విగ్రహ కమిటీ చైర్మన్ నాగుల వేణు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, నీలా వెంకటేశ్, పిల్లి రామారాజు , వంగూరి నారాయణ, ప్రసన్న, రామ దాసు, సత్తయ్య, వెంకన్న, అల్లి వేణు, ఐతగోని జనార్దన్ గౌడ్, సింగం లక్ష్మి, కొండూరు సత్య నారాయణ, పద్మ, గోవర్ధన్, నాగరాజు, సతీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ: బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

అమ్మకు బోనం

● గ్రామాల్లో బోనాల సందడి
● మిర్యాలగూడ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నల్లగొండ 11వ వార్డు వినాయక హౌసింగ్ బోర్డులో బోనం ఎత్తుకెళ్తున్న మహిళలు

మిర్యాలగూడ, ఆగస్టు 25 : శ్రావణ మాసం పురస్కరించుకున్నారు పట్టణంలోని తాళ్లగడ్డ పందిర్లపల్లి చెరువు కట్ట ముత్యాలమ్మ బోనాల మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. మహిళలు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ బాసాని అలివేలు గిరి, గాయం ఉపేందర్‌రెడ్డి, స్కైలాబ్‌నాయక్, చిలుకూరి బాలకృష్ణ, జలందర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్,టు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

● మర్రిగూడ : మండలంలోని ఖుదాభక్ష్‌పల్లిలో ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం గ్రామస్తులు నిర్వహించుకున్నారు. పోతురాజులు, శివసత్తుల విన్యాసాల నడుమ మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మగిరేష్, పీఏస్సార్ యువసేన సభ్యుడు పందుల పాండుగౌడ్, జావీద్, నాగరాజు, కారింగు నర్సింహ, శేఖర్, జంగయ్య, సైదులు పాల్గొన్నారు.

● రామగిరి : శ్రావణ మాసం పురస్కరించుకుని స్థానిక దేవరకొండ రోడ్డులోని 11వ వార్డు పరిధిలోని వినాయక హౌసింగ్‌బోర్డులో ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారికి బోనా లు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళాలు బోనా లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

● నార్కట్‌పల్లి :యాదవుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం కుండను పూజించి డప్పు చప్పుళ్లతో నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు.

నార్కట్‌పల్లి: బోనాల ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మిర్యాలగూడ బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మర్రిగూడ: కుదాభక్ష్‌పల్లిలో..

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ పెద్దమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 25 :దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ తెలిపారు. ఆదివారందేవరకొండ పట్టణంలోని పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో గ్రామ దేవతలను పూజించుకోవడం సంప్రదాయంగా వస్తుందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ ఎంపీపీ జాన్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలంయాదవ్, నాయకులు మాధవ రెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కిన్నెర హరికృష్ణ, పొన్నెబోయిన సైదులు, మల్లయ్య, నేతాళ్ల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ

గోప్యనాయక్‌ను పరామర్శిస్తున్న రవీంద్రకుమార్

చందంపేట, ఆగస్టు 25: మండలంలోని పా తూరు తండా కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మునావత్ గోప్య నాయక్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం గోప్యనాయక్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యుల కు సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు భానునాయక్ ఉన్నారు.

మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న జేవీవీ, ప్రజా సంఘాల నాయకులు.

మిర్యాలగూడ, ఆగస్టు 25 : మండలంలోని కురియాతండాలో మూడు నెలలుగా గుడిసెలు, గడ్డివాములు దగ్ధమవుతున్నాయని తెలుసుకున్న జనవిజ్ఞాన వేదిక, ప్రజా సంఘాల నాయకులు ఆదివారం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. మాజీ సర్పంచ్ ధనావత్ సూర్య, ఉప సర్పంచ్ ధనావత్ ధావులు కొన్ని రోజుల నుంచి పలువురి గుడిసెలు, గడ్డివాములు దగ్ధమవుతున్నాయని వారికి వివరించారు. ఈ సందర్భంగా జేవీవీ, ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ రాజు, కోల శ్రీనివాస్, కస్తూరి ప్రభాకర్, కొండల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కె.సుదర్శన్ మాట్లాడుతూ గ్రా మస్తులు మంత్ర తంత్రాలను నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ధనావత్ బలరాం, మహేశ్, హరి, వాల్య, తేజ, బబ్రు పాల్గొన్నారు.

డీసీఎంను ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు.. క్లీనర్ మృతి

శెట్టిపాలెం వద్ద ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బస్సు

మిర్యాలగూడ(వేములపల్లి), ఆగస్టు 25: ఆగి ఉన్న డీసీఎంను వెనుక నుంచి ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో బస్సు క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులోగల నార్కట్‌పల్లి– అద్దంకి రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్నింగ్ స్టార్ ట్రావెల్ బస్సు రాత్రి 8 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల నుంచి 27 మంది ప్రయాణికులతో బయల్దేరింది. రాత్రి సుమారు 2గంటల సమయంలో వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులోని మహర్షి మిల్లు వద్ద రోడ్డు వెంట ఆగి ఉన్న డీసీఎంను అతి వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. బస్సు క్లీనర్ దావాల దావీద్ (40) పడి అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ఈ ఘటనలో బస్సులోని డ్రైవర్ కేసాని మురళీకృష్ణతో పాటు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా వారిని వేరొక బస్సులో తమ గమ్య స్థానాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఏఎస్ఐ నరసింహారావు తెలిపారు. కాగా మృతుడు దావీద్ చిలకలూరి పేట వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటుండగా అతనికి ముగ్గురు ఆడ పిల్లలు.

వేములపల్లిలో బోల్తా పడిన బస్సు

అదుపు తప్పి ట్రావెల్ బస్సు బోల్తా

వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఎల్‌వీఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు శనివారం సాయంత్రం 5గంటలకు జగిత్యాల నుంచి 30 మంది ప్రయాణికులతోపాటు ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్‌తో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పామూరుకు బయల్దేరింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున సుమారు 3గంటల సమయంలో మండల కేంద్రంలోని ఎన్ఎస్పీ కాలనీ సమీపంలోకి రాగానే బస్సు ముందు గల ఎడమ టైర్ పేలి ఒక్కసారిగా అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని రోడ్డు అవతల వైపునకు వెళ్లి బోల్తా పడిందన్నారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు స్వల్పంగా గాయపడిన ప్రయాణికులను వెంటనే ఇతర బస్సులో ఎక్కించి పంపించారు. అనంతరం క్రేన్‌తో బస్సును లేపి రోడ్డు పక్కకు పెట్టారు.

ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న మిత్రులు

గుర్రంపోడ్, ఆగస్టు 25 : మండలంలోని కొప్పోల్ గ్రామానికి చెందిన గట్టుపల్లి యాదగిరి రెడ్డి ఇటీవల మరణించగా, అదే గ్రామానికి పాలోజు అంజయ్య చారి పక్ష పాతంతో బాధ పడుతున్నాడు. వారి కుటుంబాలకు ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేరో రూ.5 వేలు చొప్పున అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల నవీన్ కుమార్, గౌరవ సలహాదారు కొమ్ము రామదాసు, కార్యదర్శి నేనావత్ శంకర్ నాయక్, ట్రెజరర్ అయితరాజు నాగరాజు, త్రిపురారం మండలాధ్యక్షుడు ధనావత్ గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శి ధనావత్ లచ్చు నాయక్, గ్రామ యువకులు తేలు కుంట్ల రవి, వెంకటాచారి, రామకృష్ణ, నరేశ్, శంకర్ గౌడ్, రామకృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు నెలవారం పూజలు

నకిరేకల్, ఆగస్టు 25 :బోనాల ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ముత్యాలమ్మ ఆలయంలో నెలవారం పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించిన అనంతరం ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు ఆలయ కమిటీని, పట్టణ ప్రముఖులను శాలువాలతో సన్మానించారు. ముత్యాలమ్మ అమ్మవారు ఈ రెండు రోజులు ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తారని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో గుడి చైర్మన్ గంగాధర యోగానందం, నాయకులు దైద రవీందర్, పన్నాల రాఘవరెడ్డి, మురారి శెట్టి కృష్ణమూర్తి, చెవుగోని శ్రీను, లింగాల వెంకన్న, కాళికామాత, శివాలయం చైర్మన్లు రవిశంకర్, ఉప్పల రమేశ్, ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు చెవుగోని సైదులు, కార్యదర్శి యాసారపు వెంకన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యుడు మోహన్‌రెడ్డికి సతీవియోగం

నకిరేకల్, ఆగస్టు 25 :నకిరేకల్ పట్టణానికి చెందిన వైద్యుడు, లయన్స్ క్లబ్ ఫస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి సతీమణి శాంతమ్మ శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె దేహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యానాల మోహన్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లె విజయ్, కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, నాయకులు పెండెం సదానందం, సామ శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకన్న, గుర్రం గణేష్, దైద పరమేశం, జొర్రిగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

త్రిపురారం, ఆగస్టు 25 : మండలంలోని కంపసాగర్ గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు మైనం పెంటయ్య ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కొండ భాస్కర్ ఆదివారం మైనం పెంటయ్యను పరామర్శించి రూ.10వేలు అంద జేశారు. కార్యక్రమంలో మైనం నాగయ్య, పరంగి నాగరాజు, మామిడి వెంకన్న, కొట్టల కోటయ్య, పాతకోటి గురవయ్య పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

● పాల్గొన్న జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్



మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కేక్ కట్ చేయిస్తున్న మాజీ జడ్పీ మాజీ చైర్మ బండ నరేందర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

నల్లగొండ రూరల్, ఆగస్టు 25: నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి 52 వ జన్మదిన వేడుకలను ఆదివారం నల్లగొండలోని వీటీ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ భూపాల్‌రెడ్డికి కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు కంచర్లను భారీ గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్వీ అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అలాగే కార్యకర్తలు పలు చోట్ల అన్నదానం ఏర్పాటు చేశారు. వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నల్లగొండ, కనగల్ మండలాలధ్యక్షులు ఐతగోని యాదయ్య, దేప వెంకట్‌రెడ్డి, మాలె శరణ్యారెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, తవిట కృష్ణ, కొప్పుల వినమమ్మ, గుండెబోయిన జం గయ్య, బడుపుల శంకర్, మేకల ఆరవిందర్‌రెడ్డి, నారబోయిన నర్సింహ, బోదనపు వెంక ట్‌రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, నాయకులు నిరంజన్ వలీ, కటికం సత్తయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, మాజీ ఎంపీపీ కరీం పాషా, గాదె రామ్‌రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్, మారగోని గణేశ్, కొండూరు సత్యనారాయణ, తిరుమల సైదులు, చామకూరి లింగస్వామి, కత్తుల వర్మ, శంకర్, రమేశ్, మహేశ్, సురేశ్, వెంకన్న పాల్గొన్నారు.

ఉరుమండ్లలో కంచర్ల పూజలు

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మె ల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూజలు చేశారు. అనంతరం భూపాల్‌రెడ్డి కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాసరెడ్డి, సుంకరి యాదగిరి, దోటి భిక్షం, సాగర్ల వెంకన్న, హరిప్రసాద్, సుంకరబోయిన నర్సింహ, ఆవుల నర్సింహ, బెలిజ సత్యనారాయణ, చిన్న నర్సింహ పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయంలో ..

నల్లగొండ సిటీ : మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా దర్వేశిపురం శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు మర్రి రేణుక, నాయకులు రామచంద్రు, కృష్ణయ్య పాల్గొన్నారు.

దేవరకొండ ఏరియా ఆస్పత్రిలో ఆరుగురి సిబ్బంది సస్పెన్షన్

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 25 : దేవరకొండ ఏరియా ఆస్పత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జాయింట్ కలెక్టర్ పూర్ణ చందర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ మంగ్తానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రాత్రి గర్భిణి ప్రసవం కోసం కాగా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విరణ చేపట్టిన జేసీ ఈ మేరకు సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. నలుగురు శానిటరీ సూపర్‌వైజర్లు ఉండగా, ఇద్దరు వర్కర్లు సస్పెండ్ అయిన వారిలో ఉన్నారు.

నేడు గురుకుల ఒకేషనల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

హాలియా, ఆగస్టు 25 : నల్లగొండ ఎస్ఎల్‌బీసీలో పోప్ జాన్ పాల్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న అనుముల మండలానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఒకేషనల్ కోర్సులో 7 సీట్లకు సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీలో 5 ఫార్మా టెక్నాలజీలో 2 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన వివరించారు. ఐదుగురు ఎస్సీ , ఒకటి ఓసీ, మరొకటి ఎస్టీకి అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సీటు కావల్సిన అభ్యర్థులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నల్లగొండలోని ఎస్ఎల్‌బీసీలో పోప్ జాన్ పాల్ జూనియర్ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. వివరాల కోసం 7995 010667, 7989594519 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా వినోద్

గుర్రంపోడ్, ఆగస్టు 25 : బీజేపీ గుర్రంపోడ్ మండలాధ్యక్షుడిగా మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన మామిడి వినోద్‌ను రెండో సారి ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి వినోద్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

వేంపాడులో ఓపెన్ జిమ్ ఏర్పాటు

వేంపాడులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్

నిడమనూరు, ఆగస్టు 25: మండలంలోని వేంపాడు గ్రామంలో ఓపెన్ జిమ్ అందుబాటులోకి వచ్చింది. గ్రామ ప్రజల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటుకు అప్పటి సర్పంచ్ అర్వ స్వాతి ప్రతిపాదన మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ కృషి తో బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. ఓపెన్ జిమ్ నిర్మాణ హక్కులను దక్కించుకున్న గుత్తేదారు ఇటీవల నాగార్జున ఎడమ ప్రధాన కాల్వ పక్కన ప్రధాన రహదారిని ఆనుకుని నిర్మాణ పనులను పూర్తి చేయడంతో గ్రామ యువకులకు జిమ్ అత్యంత అనువుగా ఉంది. దేహదారుఢ్యాన్ని పెంపొందించుకునేందుకు జిమ్ ఎంతగానో ఉపకరిస్తుందని యువకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలల్లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు

కనగల్‌లో వెంకటేశ్వర విద్యామందిర్‌లో వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు,చిన్నారులు

రామగిరి, ఆగస్టు 25: కనగల్ మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర విద్యా మందిర్‌లో కరస్పాండెంట్ బల్గూరి వెంకన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాలలో ఉట్లు కొట్టే కార్య క్రమాన్ని నిర్వహించారు. నల్లగొండలోని దేవరకొండ రోడ్డులో గల ది మాస్టర్ మైండ్ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో పాఠశాల చైర్మన్ గుండబోయిన జాన య్య, డైరెక్టర్ ఎస్.శ్రీనివాసులతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లగొండ : సాధన ఉన్నత పాఠశాలలో చిన్నారులు చిన్నికృష్ణుడు, గోపికల వేష ధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాలలో ఉట్లు కొట్టే కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జిట్ట దిలీప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జిట్టా సంగీత ఉపాధ్యాయులు పుట్ట రవి, మలిపెద్ది వెంకట్‌రెడ్డి, సీహెచ్ భవాని, స్వప్న పాల్గొన్నారు

నల్లగొండలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో..

సాధన స్కూల్‌లో..

చిట్యాల, ఆగస్టు 25 : మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి సాయి కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఆయనతో పాటు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 201 త1-12 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ. 35 వేలు పోగు చేసి ఆదివారం ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే జహంగీర్, మధ్యపురి శ్రీశైలం, మహంకాళి మహేశ్ కుమార్, అంతటి నరేశ్, గంగాపురం పరమేశ్, అంతటి పరమేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందిస్తున్న మిత్రులు

మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి చిన్ననాటి మిత్రులు ఎస్ఎస్సీ 2000-01 బ్యాచ్‌కు చెందిన వారు రూ. 60వేలను ఆదివారం అతడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జన్నపాల శ్రీను, పాకాల సత్యనారాయణ చెరుకు వెంకన్న, రవి, రాజు, ఉయ్యాల స్వామి, పరమేశ్ పాల్గొన్నారు.

చిట్యాల, ఆగస్టు 25 : హాలియాకు చెందిన డేగావత్ వనిత హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. హాలియా ఎస్ఐ సతీశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన డేగావత్ వనిత (32) రాంబాబు, భార్యా భర్తలు. వీరికి పదేండ్ల క్రితం వివాహమైంది. భార్యా భర్తల మధ్య గొడవ కారణంగా వనితఈ నెల 22న గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా ఈ నెల 24న సాయంత్రం మృతి చెందినది. మృతురాలి సోదరుడు సభావత్ రంగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వనిత మృత దేహానికి నాగార్జున సాగర్ కమలానెహ్రూ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్రంపోడ్ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా సతీశ్

గుర్రంపోడ్, ఆగస్టు 25: గుర్రంపోడ్ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నకిరబోయిన సతీశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య ఆదివారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో తగుళ్ల సత్త య్య, షేక్ సయ్యద్‌మియా, కుప్ప అమరేందర్ గౌడ్,షేక్ మదార్ షా,మేడి వెంకన్న, వెలుగు రవి, షేక్ ఖాసీం పాల్గొన్నారు.

టీఎస్‌పీఆర్టీయ